క్లుప్తంగా

వృత్తివిద్య కోర్సులతో ఉపాధి సులభం



నూజివీడు: వృత్తి విద్య కోర్సులను అభ్యసించడం ద్వారా విద్యార్థులు త్వరగా ఉపాధి పొందవచ్చని స్థానిక జెడ్పీ బాలికల హైస్కూల్ ప్లస్ ప్రధానోపాధ్యాయుడు వీవీఎస్ సత్యనారాయణ అన్నారు. హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు గురువారం ఇండస్ట్రియల్ విజిట్ చేశారు. పట్టణంలోని గార్మెంట్స్‌ను సందర్శించి అక్కడ తయారు చేస్తున్న వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు ఒకేషనల్ కోర్సులకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఉపాధ్యాయులు డి.శ్రీనివాసరావు, బత్తుల అనురాధ, లావణ్య, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత

ఆగిరిపల్లి: మండలంలోని తత్ర గ్రామానికి చెందిన మాణికల శ్రీనివాసరావు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. వైఎస్సార్ బీమా మంజూరు కావడంతో తక్షణ సాయం కింద రూ. 10 వేలను మృతుని భార్యకు సర్పంచ్ రాఘవరపు సురేష్ గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుసునూరు శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

న్యాయ సేవల శిబిరం వాయిదా

నూజివీడు: నూజివీడులో ఈనెల 3వ తేదీన నిర్వహించాల్సిన నూతన తరహా న్యాయ సేవల శిబిరం వాయిదా పడిందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 15వ అదనపు జిల్లా జడ్జి ఎ.నాగశైలజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని రోటరీ ఆడిటోరియంలో నిర్వహించాలని ముందుగా ప్రకటించగా అనివార్య కారణాల వల్ల వాయిదా పడిందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

25 మద్యం బాటిళ్లు స్వాధీనం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి శాంతి నగర్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి రూ.4,140 విలువైన వివిధ బ్రాండ్లకు చెందిన 25 మద్యం బాటిళ్లను గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ పాపారావుకు అందిన సమాచారం మేరకు స్థానిక ట్రాన్స్‌ఫార్మర్ వీధిలో బడ్డీకొట్టు నిర్వహిస్తున్న బండి వెంకటరత్తయ్య షాపును తనిఖీ చేశారు. అక్రమంగా మద్యం బాటిళ్లు ఉండటాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ ఎం.సత్యనారాయణ తెలిపారు.

సారా విక్రేత అరెస్ట్

ముసునూరు: చెక్కపల్లి గ్రామంలో సారా విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌ఐ పి.వాసు తెలిపిన వివరాల ప్రకారం.. చెక్కపల్లిలో అనగాని శ్రీను సారా విక్రయిస్తుండగా పోలీసులు దాడిచేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. మూడు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టుకు హాజరుపరిచారు.

ఆరుగురు జూదరుల అరెస్ట్


ముసునూరు: పేకాట శిబిరంపై మెరుపు దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్‌ఐ పి.వాసు తెలిపిన వివరాల ప్రకారం.. రమణక్కపేటలో అతి రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై గురువారం ఎస్‌ఐ సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.1,135 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిని శుక్రవారం నూజివీడు కోర్టుకు హాజరుపరుస్తారు.

సాంకేతిక ప్రగతితో విజయాలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): విద్యార్థులు సాంకేతిక ప్రగతిని అందిపుచ్చుకున్నప్పుడే మంచి విజయాలను సాధిస్తారని ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్స్ విజయవాడ సెంటర్ చైర్మన్ డాక్టర్ బి.రాజశేఖర్ అన్నారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఐఈటీఈ స్టూడెంట్ ఫోరమ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆ సంస్థ రజతోత్సవాలను పురస్కరించుకొని స్టూటెంట్స్ డే-2024 కార్యక్రమాన్ని ఆ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాలను ప్రారంభించిన డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు వారి వారి రంగాల్లో వస్తున్న నూతన ఆవిష్కరణలను తెలుసుకొని ఎప్పటికప్పుడు తమను తాము ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ప్రధానంగా కొత్త అంశాలను తెలుసుకున్నప్పుడే ప్రమాణాలు పెరుగుతాయని చెప్పారు. విద్యార్థులు ఆ దిశగా అడుగులు వేయాలని కోరారు. అందుకోసం ఐఈటీఈ సంస్థ అండగా ఉంటుందని పేర్కొన్నారు. సంస్థ కార్యదర్శి డాక్టర్ సుజిత్ కల్లూరి మాట్లాడుతూ విద్యార్థులకు ఆసక్తి ఉన్న సాంకేతిక అంశాల్లో ఆలోచనల మార్పిడికి, ఉమ్మడి వేదికను అందించేందుకు తమ సంస్థ కృషి చేస్తోందన్నారు. అనంతరం ఐఈటీఈ కళాశాల మధ్య ఒప్పందాన్ని చేసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి పి.లక్ష్మణస్వామి, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆమెకు అగ్రస్థానం

- మైలవరం నియోజకవర్గంలో మహిళా ఓటర్లదే పైచేయి
- స్థానిక సంస్థలలో మహిళా ప్రజాప్రతినిధులే ఎక్కువ
- మహిళలకు అగ్ర తాంబూలం అందించిన వైఎస్ జగన్ ప్రభుత్వం



మైలవరం నియోజకవర్గంలో ఓటర్ల వివరాలు

మొత్తం ఓటర్లు	2,76,409
మహిళలు	1,41,981
పురుషులు	1,34,410
ఇతరులు	18

జి.కొండూరు: మైలవరం నియోజకవర్గ రాజకీయ ముఖచిత్రంలో మహిళా ఓటర్లదే పైచేయిగా ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్నిక వరకు మహిళా ఓటర్లే కీలకంగా మారనున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత సాధనలో భాగంగా మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పెద్దపీట వేసింది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిపక్ష పార్టీలు సైతం మహిళలను ప్రసన్నం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నాయి. నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో మొత్తం 2,76,409 ఓటర్లు ఉండగా మహిళలు 1,41,981 మంది ఉన్నారు.

మహిళలకు అధిక ప్రాధాన్యం..

రాజకీయ రంగంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యంతో వైఎస్ జగన్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలకు అగ్ర తాంబూలం అందించింది. పలు చోట్ల 50 శాతానికి పైగా రిజర్వేషన్ కల్పించి మహిళల పట్ల చిత్తశుద్ధిని చాటుకుంది. మైలవరం నియోజకవర్గంలో ఐదు మండలాల పరిధిలో 61 గ్రామ పంచాయతీలకు గానూ 31 గ్రామ పంచాయతీలను మహిళలకు కేటాయించగా 73 ఎంపీటీసీ స్థానాలకు 41 ఎంపీటీసీ స్థానాలను మహిళలకు కేటాయించింది. అదేవిధంగా ఐదు మండలాల ఎంపీపీలను సైతం మహిళలకే కేటాయించడంపై మహిళల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గంలో ఐదు ఎంపీపీ స్థానాలు ఉండగా వీటన్నిటిని మహిళలకు కేటాయించారు.

మైలవరం నియోజకవర్గంలో మహిళా సర్పంచ్‌ల వివరాలు

మండలం	సర్పంచ్‌లు	మహిళలు	పురుషులు
మైలవరం	13	7	6
జి.కొండూరు	22	11	11
రెడ్డిగూడెం	13	6	7
ఇబ్రహీంపట్నం	10	5	5
విజయవాడ రూరల్	3	2	1

మైలవరం నియోజకవర్గంలో మహిళా ఎంపీటీసీల వివరాలు

మండలం	ఎంపీటీసీలు	మహిళలు	పురుషులు
మైలవరం	19	11	8
జి.కొండూరు	16	10	6
రెడ్డిగూడెం	13	8	5
ఇబ్రహీంపట్నం	11	6	5
విజయవాడ రూరల్	14	7	7

మహిళలంతా వైఎస్సార్ సీపీ వైపే



మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను నేరుగా మహిళలకు అందిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 50 శాతానికి పైగా సీట్లను మహిళలకు కేటాయించారు. మహిళలంతా మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నాం.

– వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ, ఎంపీపీ, జి.కొండూరు

రాజకీయ ఎదుగుదలకు అవకాశం



వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేసింది. మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు రాజకీయంగా ఎదిగేందుకు అవకాశం కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే నేను ఎంపీటీసీగా ఎన్నికయ్యా. మహిళలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.

– చెన్నూరు భారతి, ఎంపీటీసీ సభ్యురాలు, కట్టుబడిపాలెం

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందాలి

నల్లగట్ల స్వామిదాసు

తిరువూరు: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. స్థానిక వాహినీ కాలేజీలో గురువారం వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల సమావేశం నిర్వహించారు. స్వామిదాసు మాట్లాడుతూ దేశాభివృద్ధికి యువత రాజకీయాల్లోకి రావాలని, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ప్రజలకు చేరువ కావాలని సూచించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విద్యార్థులకు అమలు చేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా పేదలు సైతం పైసా ఖర్చు లేకుండా ఉన్నత విద్య అభ్యసించే అవకాశం లభించిందని, విదేశాలకు వెళ్లే విద్యార్థులకు కూడా ప్రభుత్వమే నిధులు సమకూరుస్తోందని వివరించారు. వచ్చే ఎన్నికల్లో యువత వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, జిల్లా అధ్యక్షుడు దొడ్డా అంజిరెడ్డి, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం సమావేశంలో మాట్లాడుతున్న స్వామిదాసు

తైక్వాండోలో ఎల్బీఆర్‌సీఈ విద్యార్థి ప్రతిభ



మైలవరం: మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల (ఎల్బీఆర్‌సీఈ) విద్యార్థి జాతీయ స్థాయిలో జరిగిన జూనియర్స్, సీనియర్స్ తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి పతకాలు సాధించాడని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు మాట్లాడుతూ గత నెల 16 నుంచి 21 వరకు రాజస్థాన్‌లోని సవై మాదాపూర్‌లో జరిగిన జాతీయ స్థాయి జూనియర్స్, సీనియర్స్ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో తమ కళాశాలకు చెందిన ఐటీ విద్యార్థి షేక్ చాన్‌బాషా మిక్స్‌డ్ షేర్ పూంసేలో పసిడి పతకం, సెకండ్ టీమ్ పూంసేలో పసిడి పతకం, మూడవ ఇండివిడ్యువల్ పూంసేలో రజత పతకం సాధించాడని చెప్పారు. చాన్‌బాషాను, శిక్షణ ఇచ్చిన ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ ఎస్‌పీ రాజ్‌కుమార్, అసిస్టెంట్ పీడీలు ఎస్. దుర్గారెడ్డి, ఎం. బేబీరాణిలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

రహదారి భద్రత నియమాలపై అవగాహన

నూజివీడు: విద్యార్థి దశ నుంచే రహదారి భద్రత నియమాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని నూజివీడు రవాణా శాఖాధికారి జి.నాగమురళి అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని సెయింట్ థామస్ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రోడ్డును దాటేటప్పుడు రెండు వైపులా చూసి వాహనాలేవీ రావడం లేదని నిర్ధారించుకున్నాకే దాటాలన్నారు. స్కూల్ బస్సులను దిగిన తరువాత బస్సు వెళ్లిపోయిన అనంతరమే అక్కడి నుంచి వెళ్లాలన్నారు. బస్సు దిగిన తరువాత బస్సు ముందు భాగం నుంచి ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకూడదన్నారు.

బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు క్యూ పద్ధతిని పాటించాలని, బస్సు కదులుతున్నప్పుడు బస్సు ఎక్కడం గాని, దిగడం గాని చేయకూడదన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ సీహెచ్ సూర్య పవన్‌కుమార్ మాట్లాడుతూ కూడళ్లలో జీబ్రా క్రాసింగ్‌ల వద్దే రోడ్డు దాటాలన్నారు. మైనర్లు వాహనాలను నడపరాదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను నడపరాదని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిన్నపరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ సత్యనారాయణ

నిబంధనలు పాటించకుంటే చర్యలు

ఇబ్రహీంపట్నం: వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎం.సత్యనారాయణ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వివిధ వాహనాల డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై గురువారం అవగాహన కల్పించారు. ఇబ్రహీంపట్నం కేంద్రంగా రెండు జాతీయ రహదారులు విస్తరించి ఉన్నందున హైదరాబాద్, మైలవరం, విజయవాడ వైపు బస్టాపుల్లో ఆటోలు, ఇతర వాహనాలు నిలపరాదన్నారు. బండికి సంబంధించి రికార్డులు దగ్గర ఉంచుకోవాలని చెప్పారు. పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. ఎస్‌ఐ ధర్మరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ

నూజివీడు: ఏలూరు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం బోధించే ఉపాధ్యాయులకు శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించేందుకు విద్యా శాఖాధికారులు ఏర్పాట్లు చేశారు. సాంకేతికత అభివృద్ధి చెందిన నేటి రోజుల్లో బోధనలో వచ్చిన డిజిటల్ లెర్నింగ్‌పై ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా శిక్షణ తరగతులను ఏర్పాటు చేసింది.



దేవతామూర్తులను ఊరేగిస్తున్న రజకులు

వైభవంగా రంగుల మహోత్సవం

పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారు, స్వామివార్ల విగ్రహాలను సేవకులు (రజకులు) తలపై పెట్టుకుని గ్రామంలో ఊరేగించారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ చేసిన కోలాట నృత్యాలు జరిగాయి. భేతాళ, కొమ్ములవారి నృత్యాలు, కోలాట ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

–పెనుగంచిప్రోలు



కోలాట ప్రదర్శన, నృత్య కళాకారులతో ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు, ఈవో రమేష్‌నాయుడు



కొమ్ములు వారి నృత్యాలు

అధికారుల బాధ్యతల స్వీకారం



ఉమాదేవి ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ



శ్రీనివాస్ మైలవరం ఎంపీడీఓ



మంగా కుమారి చాట్రాయి ఎంపీడీఓ



శ్రీనివాసరావు జి. కొండూరు ఎంపీడీఓ



పద్మావతిదేవి ముసునూరు ఎంపీడీఓ

ఇబ్రహీంపట్నం: ఎంపీడీఓ ఉమాదేవి గురువారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా అమరావతి ఎంపీడీఓగా పనిచేస్తూ బదిలీపై ఆమె ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ రామకృష్ణనాయక్ పల్నాడు మండలానికి బదిలీపై వెళ్లారు. పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.

మైలవరం ఎంపీడీఓగా పి.శ్రీనివాస్..

మైలవరం: మైలవరం ఎంపీడీఓగా పి.శ్రీనివాస్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన లక్ష్మీకుమారి బదిలీ కాగా ఆమె స్థానంలో శ్రీనివాస్ వచ్చారు. ఇప్పటి వరకు ఈయన వెస్ట్ గోదావరి జిల్లా పోలవరం ఎంపీడీఓగా పనిచేశారు. పోలవరం నుంచి బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు.

చాట్రాయి ఎంపీడీఓగా మంగా కుమారి..

చాట్రాయి: చాట్రాయి ఎంపీడీఓగా మంగా కుమారి గురువారం బాధ్యతలు చేపట్టారు. టి.నర్సాపురం ఎంపీడీఓగా పనిచేస్తున్న ఆమె ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ దుర్గాప్రసాద్ గుంటూరు జిల్లా పత్తిపాడు మండలానికి బదిలీ అయ్యారు.

జి.కొండూరు ఎంపీడీఓగా శ్రీనివాసరావు..

జి.కొండూరు: జి.కొండూరు ఎంపీడీఓగా ఎ. శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన అనూరాధ గుంటూరు జిల్లాకు బదిలీపై వెళ్లగా శ్రీనివాసరావు గుంటూరు జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును మండల ప్రజా పరిషత్ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.



తిరువూరు నగర పంచాయతీ కమిషనర్ లోవరాజును అభినందిస్తున్న కౌన్సిలర్లు, నాయకులు

ముసునూరు ఎంపీడీఓగా పద్మావతిదేవి..

ముసునూరు: ముసునూరు ఎంపీడీఓగా పద్మావతిదేవి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆమె భీమడోలు నుంచి ముసునూరుకు బదిలీపై వచ్చారు. అలాగే కాకినాడ జిల్లా కరప మండల ఈఓపీఆర్డీగా పనిచేసిన శ్రీనివాసరావు ముసునూరు ఈఓపీఆర్డీగా బాధ్యతలు స్వీకరించారు.

కమిషనర్ లోవరాజు బాధ్యతల స్వీకారం..

తిరువూరు: తిరువూరు నగర పంచాయతీ కమిషనర్‌గా తూర్పు గోదావరి జిల్లా ముమ్మిడివరం నుంచి బదిలీపై వచ్చిన లోవరాజు బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు నగర పంచాయతీ కౌన్సిలర్లు మోదుగు ప్రసాద్, మూడు దుర్గారావు, కాకర్లమూడి సుందరకుమార్, పరసా సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు చెన్నారావు, గోపాలరావు, రవి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.

ఠంచనుగా పింఛన్ల పంపిణీ

మైలవరం: మైలవరంలో గురువారం ఉదయాన్నే సచివాలయ వలంటీర్లు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి తలుపు తట్టి పెన్షన్లను అందజేశారు. మొదటి రోజే 95 శాతం మందికి సామాజిక పెన్షన్లు అందజేశారని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు అందజేయడంపై లబ్ధిదారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

- **చాట్రాయి:** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వైఎస్సార్ సీపీ నాయకుడు దామెర ప్రసాద్‌బాబు అన్నారు. గురువారం చాట్రాయి గ్రామానికి చెందిన అంబటి చెన్నారావుకు మంజూరైన డయాలసిస్ పింఛన్ రూ.10 వేల నగదును ఆయన అందజేశారు. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, పార్టీ నాయకుడు సంకు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
- **ఆగిరిపల్లి:** మండలంలో గురువారం వేకువజాము నుంచే పింఛన్ల పంపిణీ జోరుగా సాగింది. మండల వ్యాప్తంగా 9,950 లబ్ధిదారులు ఉండగా తొలిరోజు 6,600 మందికి పింఛన్లు పంపిణీ చేశామని మండల పరిషత్ కార్యాలయ ఏఓ అబ్దుల్ సలాం తెలిపారు. నెక్కలం గొల్లగూడెంలో జెడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఉదయాన్నే పింఛన్లు అందడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.
- **నూజివీడు:** నూజివీడు పట్టణం, మండలంలో వలంటీర్లు గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. ఉదయం ఆరు గంటల కల్లా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి తలుపు తట్టి పింఛన్ నగదును అందజేశారు. మండలంలో 10,493 పింఛన్ లబ్ధిదారులు ఉండగా తొలిరోజు 9,048 పింఛన్లను పంపిణీ చేశారు. పట్టణంలో 5,845 లబ్ధిదారులకు గానూ 5,052 పింఛన్లను అందజేశారు. రెండు రోజుల్లో పింఛన్ల పంపిణీని పూర్తి చేయాలని వలంటీర్లు కృషి చేస్తున్నారు.



నూజివీడులో దివ్యాంగురాలికి పింఛన్ అందజేస్తున్న వలంటీరు



చాట్రాయిలో లబ్ధిదారుకు పింఛన్ అందజేస్తున్న ప్రసాద్‌బాబు తదితరులు

ఆకట్టుకున్న శ్రీకృష్ణ రాయబారం నాటకం

తిరువూరు: స్థానిక చంద్రమౌళీశ్వరాలయ ప్రాంగణంలో గత 5 రోజులుగా జరుగుతున్న త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు గురువారం ముగిశాయి. చివరిరోజు కార్యక్రమాల్లో శ్రీ సత్యసాయి, వీరాంజనేయ నాట్య మండలుల ఆధ్వర్యంలో ప్రదర్శించిన శ్రీకృష్ణ రాయబారంలోని పడకసీను, పాండవ సందేశం నాటకం ప్రేక్షకులకు కనువిందు చేసింది. పాతకొట్టు రామిరెడ్డి బృందం సంకీర్తన, సత్యసాయి భజన మండలి సంకీర్తన, ఇస్కాన్ సంఘం ఆధ్వర్యంలో భక్తిరంజని కార్యక్రమాలు జరిగాయి. వేద పండితులు సీతారామకల్యాణ మహోత్సవం, పట్టాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. త్యాగరాజ గాన కళా సమితి కార్యదర్శి మురుకుంట్ల సీతారామలింగేశ్వర శర్మ పర్యవేక్షణలో ఆరాధనోత్సవాలు జరిగాయి.



శ్రీకృష్ణరాయబారం నాటకంలోని ఓ సన్నివేశం

రద్దీ సమయంలో ఇబ్బందులకు గురి కావద్దు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): అమ్మవారి దర్శనానికి రద్దీగా ఉండే సమయంలో విచ్చేసి ఇబ్బందులకు గురికావద్దని దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు వృద్ధులు, వికలాంగులకు సూచించారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన వృద్ధులు, వికలాంగులకు చేసిన ప్రత్యేక ఏర్పాట్లను గురువారం చైర్మన్ పరిశీలించారు. ప్రతి రోజు మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారికి మహా నివేదన సమర్పించే తరుణంలోనూ, ఆ తర్వాత గంట వరకు క్యూ లైన్లు రద్దీగా ఉంటున్న నేపథ్యంలో వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక దర్శన సమయాన్ని కేటాయించినట్లు రాంబాబు పేర్కొన్నారు. ఉదయం 11 గంటల లోపు, మధ్యాహ్నం 2 గంటల తర్వాతే దర్శనానికి విచ్చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అనంతరం వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేకంగా దర్శనం కల్పించడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు.

డాక్యుమెంట్ పోయినది

బాడినేని కోటేశ్వరరావు, S/o. గంగరాజు (లేట్), డి.నెం. 5-51, జి.కొండూరు గ్రామం, జి.కొండూరు మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా అను నాకు సంబంధించిన డాక్యుమెంట్ (నెంబర్ 2807/2011) పోయినది. ఎవరికైనా దొరికినచో పై అడ్రస్సుకుగానీ లేదా ఈ క్రింది ఫోన్‌కు తెలుపగలరు. సెల్: 83412 96764.

500 మందికి అన్నదానం

లబ్బీపేట(విజయవాడ తూర్పు): మహాత్మాగాంధీరోడ్డులోని కళానికేతన్ పక్కన ఉన్న సాయిబాబా మందిరం వద్ద మొగల్రాజపురానికి చెందిన పాలా భాగ్యరాజ్ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం నిర్వహించారు. సుమారు 500 మంది అన్న సమారాధనలో పాల్గొన్నారు. భాగ్యరాజ్ మాట్లాడుతూ ఏడాదిగా ప్రతి గురువారం మందిరం వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.